



# మనం వరంగల్
## ఉమ్మడి జిల్లా అనుబంధం

బుధవారం, ఆగస్టు 23 2023 పేజీలు


## నా జీవితం
# ప్రజా సేవకు అంకితం

### ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

**హనుమకొండ, ఆగస్టు 22, మనం న్యూస్ :** తెలంగాణ ఉద్యమకారుడు సీఎం కేసీఆర్ వరంగల్ పచ్చిమ నియోజకవర్గంలో మరోసారి నాకు టికెట్ కేటాయించినందుకు బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక, అధ్యక్షుడు సీఎం కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2005 లో నేను టిఆర్ఎస్ పార్టీ లో చేరిన తర్వాత నాకు అప్పటి డివిజన్ 37 వ కార్పొరేటర్ టికెట్ ఇస్తే కార్పొరేటర్ గా గెలిచిపించిన ప్రజలకు అప్పటి టిఆర్ఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు, 2009 లో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే తెలంగాణ ఉద్యమంలో నాకు వెన్నంటి ఉంది నన్ను గెలిపించారు. తెలంగాణ కోసం రాజీనామా చేస్తే బై ఎలక్షన్స్ లో బారి మెజార్టీతో గెలిపించారు. 2014 లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతో మరోసారి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు.. ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసురుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ, ఖాజిపేట ఫాతిమా నగర్ లో ఉన్న బ్రిడ్జి ని నూతన నిర్మాణం చేస్తున్నాం, నగర ప్రజలకు వాకింగ్ ట్రాక్, సైకిలింగ్, నగరంలో 66 కాలనీ లలో 66 పార్కులు ఏర్పాటు చేసాం..15 కోట్ల తో పబ్లిక్ గార్డెన్ ను అభివృద్ధి చేశాము, అన్నీ మతాలకు కమిటీ హాల్ నిర్మాణం, కార్మికుల కోసం కార్మిక భవన్ నిర్మాణం..నగరంలో ఇంత అభివృద్ధి చేసినా కళ్ళు ఉండి చూడలేని విదంగా మాట్లాడుతున్న రాజకీయ పార్టీల నేతలు ఏం సమాధానం చెపుతారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతుల లేకుండా ఉంటే అభివృద్ధి చేసి పాటశాలలలో మౌలిక వసతుల ఏర్పాటు చేసాము.ఎన్నికలు ఎప్పుడొచ్చిన పచ్చిమ నియోజకవర్గ ప్రజలు, ఉద్యమ కారులు, గెలిపించాలని హృదయ పూర్వకంగా శిరస్సు వంచి వేడుకుంటున్నాను.. నా జీవితం ప్రజా సేవకు అంకితమన్నారు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ బాస్కర్.

## అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం
# స్వీప్‌లో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్, ఆగస్టు 22, మనం ప్రతినిధి :** అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వీప్ కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.గత ఎన్నికల ఓటింగ్ ను పరిశీలించినట్లయితే నర్సంపేట నియోజకవర్గంలో 90 శాతం ఓటింగ్ జరిగిందని అదే తూర్పు నియోజకవర్గంలో 73 శాతం మంది మాత్రమే ఓటింగ్ లో పాల్గొన్నారని, నర్సంపేట నియోజకవర్గంలో పాల్గొన్న ఓటర్లను నిదర్శంగా తీసుకుని వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు పూర్తి స్థాయి ఓటింగ్ లో పాల్గొనుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి వాలంటరీలను ఏర్పాటు చేసి వృద్ధులు, పిడబ్ల్యూడి ఓటర్ల కు సహాయ






సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాలలో వృద్ధులకు వీల్ చైర్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈసారి ఎన్నికల నిర్వహణలో హెూం ఓటింగ్ ను ఎన్నికల నియమ నిబంధనలలో పొందు పరచడం జరిగిందని, ఇందుకోసం పిడబ్ల్యూడి లు 40 శాతం కంటే ఎక్కువగా ఉన్న వాళ్ళు, అలాగే వృద్ధులకు 80 సంవత్సరాలు పై బడిన వారి కోసం హెూం ఓటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఈ హెూం ఓటింగ్ కి ఎలక్షన్ ఓటింగ్ రోజుకు 5 రోజుల ముందుగానే 12 డి ఫాం ద్వారా అప్లై చేసినట్లయితే వారు ఇంటి నుండి ఓటింగ్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ అన్నారు.రానున్న ఎన్నికల్లో మీ ఇంట్లో, మీమీ పరిసర ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఉన్నట్లు అయితే వారితో ఓటు నమోదు చేయించి ఓటరు అవేర్నెస్ కలిగించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ గత ఓటింగ్ లో వారి వారి అనుభవాలను, వారి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. ఎలక్ట్రాన్ ఓటింగ్ యంత్రం ద్వారా సీనియర్ సిటిజన్స్ కి ఓటింగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ఈవిఎం, వివిప్యాడ్ ద్వారా ఓటింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీనియర్ సిటిజన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ కి పూలమాలలతో, శాలువాలతో గౌరవంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ స్వీప్ నోడల్ ఆఫీసర్ నర్సింహమూర్తి, డిడబ్ల్యూఓ శారద, ఎలక్షన్ సూపరింటెండెంట్ విశ్వ నారాయణ, మల్లారెడ్డి జగన్మోహన్ రెడ్డి తదితర సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాపై
# అభ్యంతరాలు ఉంటే తెలపండి

### -ఈఆర్ఓ, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

**వరంగల్, ఆగస్టు 22, మనం ప్రతినిధి :** జారీచేసిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలపాలని వరంగల్ తూర్పు ఈఆర్ఓ, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. మంగళవారం సాయంత్రం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో



ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ రిజ్వాన్ బాషా, వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు మహ్మద్ ఇక్బాల్, నాగేశ్వర్ రావు లతో కలసి చర్చించారు.

-మిగతా 2లో

## గొల్ల కురుమల
# ఆర్థిక, సామజికాభివృద్ధి సాధనకే గొర్రెల పంపిణీ

**వరంగల్, ఆగస్టు 22, మనం న్యూస్ :** గ్రామీణ గొల్ల, కురుమలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతోనే గొర్రెల పంపిణీ పథకానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణిలో భాగంగా గ్రేటర్ వరంగల్ 45 వ డివిజన్ రాంపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులకు 21 లక్షల విలువ చేసే 12 యూనిట్ల గొర్రెలను ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం



70 శాతం సబ్సిడీతో, 25 శాతం లబ్ధిదారని వాటాతో గొర్రెలను లబ్ధిదారులకు అందజేస్తున్నారని తెలిపారు. మాంసం ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఉందని, తెలంగాణ రాష్ట్రంలో మాంసం దిగుమతి నుండి ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతొందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. గొర్రె కాపరులు ఈ పథకాన్ని సద్వినియోగపరచుకొని ఆర్థికంగా బలపడాలన్నారు.

## ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ను మర్యాదపూర్వకంగా కలిసిన సింగపురం ఇందిర



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 22, మనం న్యూస్ :** టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర మంగళవారం ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ను మర్యాదపూర్వకంగా కలిశారు. సింగపురం ఇందిర తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఏఐసిసి అధ్యక్షున్ని కలిసిన వారిలో ఉన్నారు.

## బోయినపల్లి వినోద్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్, ఆగస్టు 22, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో వరుసగా రెండవసారి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ ఎమ్మెల్యే నరేందర్ కి శుభాకాంక్షలు తెలిపారు.

### కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో

# ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవం







**హసన్‌పర్తి, ఆగస్టు 22, మనం న్యూస్ :** కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు ) ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ (ఇడిసి) వారిఆధ్వర్యంలో ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవాన్ని కిట్స్‌డబ్ల్యు క్యాంపస్‌లోని సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో సోమవారం విజయవంతంగా నిర్వహించిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపి., కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న డీన్ విద్యావేత్తలు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, కిట్స్‌డబ్ల్యు గర్వించదగిన పూర్వ విద్యార్థి, ఇండియన్ ఏజెన్సీస్ వరంగల్, మేనేజింగ్ డైరెక్టర్, నేరెళ్ల నవీన్ చంద్ర, భారతదేశంలో అందుబాటులో ఉన్న వనరులను వ్యాపారంగా మార్చడానికి ఇంజనీరింగ్ డొమైన్‌లో ముఖ్యంగా మెకానికల్ ఇంజనీరింగ్‌లో అవకాశాలను గుర్తించడాన్ని హైలైట్ చేశారు. ఈ ఈవెంట్ విజయవంతమైన వ్యవస్థాపకులను పెంపొందించడంలో కీలకమైన నైపుణ్యాలపై ప్రకాశవంతంగా వెలుగులోకి వచ్చింది. మంచి పారిశ్రామికవేత్తల కోసం పొటెన్షియల్‌ను ఆవిష్కరించడం, సృజనాత్మకతను పెంపొందించడం, దూసుకుపోయే ధైర్యం, మార్పును స్వీకరించడం, నాయకత్వాన్ని రూపొందించడం, పునరుద్ధరణ, క్రిటికల్ థింకింగ్, వ్యక్తీకరణ కళ, సమస్య పరిష్కారం, ఆవిష్కరణ, అనుకూలత, అనుకూలత వంటి ముఖ్యమైన నైపుణ్యాలను కూడా ఆయన హైలైట్ చేశారు. నెట్‌వర్క్‌లు, ఆర్థిక చతురత అందించడం అని తెలిపారు. ఈ ఇన్‌స్టిట్యూట్‌లో మంచి ఇంజనీర్‌ను తయారు చేయడానికి ఇంజనీరింగ్ సైన్స్, టెక్నాలజీలో మంచి జ్ఞానాన్ని అందిస్తున్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ అకడమిక్ ఫ్రేమ్‌వర్క్‌లో వ్యవస్థాపక సంస్కృతిని పెంపొందించడం యొక్క విస్తృత ప్రభావాలను వివరించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి అధ్యక్ష ప్రసంగంతో ఈ కార్యక్రమం




పతాక స్థాయికి చేరుకుంది. ఒక వ్యవస్థాపక మనస్తత్వం ఆధునిక ప్రపంచంలోని సంక్లిష్టతలను నావిగేట్ చేయడానికి విద్యార్థులను సన్నద్ధం చేస్తుందని, ఆవిష్కరణలు, పురోగతిని నడిపించే నాయకులను పెంచుతుందని ఆయన నొక్కి చెప్పారు. ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌ల లక్ష్యం ఇంజనీరింగ్ పరిజ్ఞానం, నైపుణ్యం, నాణ్యతలను అందించడం అని తెలిపారు. అతిథి సన్మానంతో సభ ముగిసింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్‌డిలు, డీన్ లు, సెంటర్ ఫర్ ఐ2ఆర్ఈ - ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, హెడ్, ప్రొఫెసర్ కె రాజనరేందర్ రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డాక్టర్ డి. ప్రభాకరా చారి, కోఆర్డినేటర్ ఇడిసి, డాక్టర్ బి జగదీష్ కుమార్, ఐఐసి ప్రెసిడెంట్, డా ఎస్ సునీల్ ప్రతాప్ రెడ్డి, ప్రొఫెసర్ ఐ/సి డాక్టర్ ఎం శ్రీకాంత్, కన్వీనర్ ఈడిసి కె కిషోర్ కుమార్, అధ్యాపకులు ఐ/సి డా ఈ కళ్యాణ్ రావు, అధ్యాపకులు, 300 లకు పైగా నూతన విద్యార్థులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు

### ముసాయిదా ఓటర్ల జాబితాపై

# అభ్యంతరాలు ఉంటే తెలపండి

**మొదటి పేజీ తరువాయి.....** ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ తూర్పు నియోజక వర్గం లోని మొత్తం 2,42,084 జనరల్ ఓటర్లు, 14 ఎన్ఆర్ఐ ఓటర్లు, 86 సర్వీస్ ఓటర్ల ముసాయిదాను సిద్ధం చేసి ప్రచురించడం జరిగిందని, ముసాయిదాను పరిశీలించి ఓటరుగా ఇప్పటి వరకు గుర్తించబడని, తప్పొప్పుల సవరణ, లిస్టులో ఉన్నటు వంటి పేర్లపై ఆక్షేపనలు, అభ్యంతరాలను తెలపడానికి అగస్టు 21 నుండి సెప్టెంబర్ 19 వరకు గడువు ఇవ్వడం జరుగుతుందని, వచ్చిన అక్షేపణ లను విచారణ చేసి సెప్టెంబర్



28 నాటికి ఆక్షేపణలు, అభ్యంతరాలను పరిశీలన జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1 న తుది ప్రచురణ కొరకు ఎలక్షన్ కమీషన్ అనుమతిని పొంది, అక్టోబర్ 4 న తుది జాబితాను ప్రచురించడం జరుగుతందని తెలిపారు. సోమవారం జారీ చేసిన ముసాయిదా ఓటరు జాబితాను చూసుకోని కొత్త ఓటరు నమోదు కొరకు ఫారం-6, తప్పొప్పుల సవరణకు ఫారం-8, ఓటర్ల జాబితాలోని పేర్ల పై ఆక్షేపనలు, వలస పోయిన, చనిపోయిన వారి వివరాలు తెలపడానికి ఫారం-7 ను వినియోగించుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు లతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు బైరి శ్యామ్, గన్నారపు రమేష్, పోతు కుమారస్వామి, దాసరి రాజేష్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, బైరి నాగరాజు, నాగపురి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ స్టేజ్ వద్ద రోడ్డు ప్రమాదం స్పాట్లో ఒకరు మృతి



**కాటారం, ఆగస్టు 22, మనం :** కాటారం మండలంలోని బస్వాపూర్ స్టేజి వద్ద సోమవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మహా ముత్తారం మండలంలోని ఉట్లపల్లి గ్రామానికి చెందిన బీసుల పోచయ్య కాటారం నుండి భూపాలపల్లి వైపు వెళుతుండగా బస్వాపూర్ స్టేజ్ వద్ద అతివేగం వచ్చిన బొగ్గు టిప్పర్ బీసుల పోచయ్య ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పోచయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న కాటారం ఎస్సై ఎం అభినవ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు.

## 30 వసారి 'ఓ' నెగిటివ్ రక్తదానం చేసిన వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కురాకుల నవీన్ కుమార్



**వరంగల్, ఆగస్టు 22, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హనుమకొండ ట్రాఫిక్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ ప్రాంతానికి చెందిన కురాకుల వెంకట లక్ష్మి – జైపాల్ పుత్రుడు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యుడు , అత్యవసర సమయంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి 'ఓ' నెగిటివ్ రక్తదానం చేస్తున్న రక్తదాత " కురాకుల నవీన్ కుమార్ " పావని నర్సింగ్ హెూమ్ నర్సంపేట లో చికిత్స పొందుతున్న దీపిక కు (27 సంవత్సరాలు) అత్యవసరంగా 'ఓ' నెగిటివ్ రక్తం అవసరం ఉండగా దీపిక భర్త ద్వారా యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) సమాచారం తెలుసుకున్న వెంటనే నవీన్ కుమార్ కు సమాచారం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ " కురాకుల నవీన్ కుమార్ " 30 వసారి 'ఓ' నెగిటివ్ రక్తదానం చేయడం జరిగింది. పోలీస్ ఉన్నతాధికారులు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ టీం సభ్యులు ప్రత్యేకంగా నవీన్ కుమార్ ను అభినందించారు.

## అర్హులైన నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలి



**పరకాల, ఆగస్టు 22, మనం న్యూస్ :** పట్టణంలో నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్, అకాల వర్షానికి ఇండ్లు కోల్పోయిన వారికి స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలి పట్టణ సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ అన్నారు పేద కుటుంబాలకు కనీసం డబల్ బెడ్ రూమ్ ఇవ్వని పరిస్థితి ఉందని నిరుపేదలను పట్టించుకునే ప్రభుత్వం ఈ ప్రభుత్వం కాదని వారు ఎద్దేవా చేశారు అర్హులైన నిరుపేదలకు వెంటనే డబుల్ రూప్ బెడ్ రూమ్ ఇప్పించాలని సీఎస్ఐ కాలనీలో డ్రైనేజీలు రోడ్లు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తెలంగాణ రాష్ట్రం వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న రేషన్ కార్డు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు ఇప్పటికైనా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని అన్నారు లేదంటే రాబోయే రోజుల్లో పరకాల పట్టణంలో ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు సిపిఎం పార్టీ సిపిఎం నాయకులు మడికొండ ప్రశాంత్ బొచ్చు ఈశ్వర్ నితిన్ నాగరాజు రణధీర్ విజయ్ మహేష్ పాల్గొన్నారు

# ఉద్యమకారులను మరిస్తే పుట్టగతులు ఉండవు

**-ఆంధ్ర పార్టీ పెత్తనాలు ఇంకెంతకాలం**
**-సెప్టెంబర్ 17న స్వతంత్ర సమరయోధులు ఉద్యమకారులకు సన్మానం**
**-చింత స్వామి రాష్ట్ర అధ్యక్షులు**



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 22, మనం న్యూస్ :** ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణను సాధిస్తే తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులను మరిస్తే కెసిఆర్ కు పుట్టగతులు ఉండవని తెలంగాణ ప్రగతి సమితి రాష్ట్ర అధ్యక్షులు చింత స్వామి అన్నారు.మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అమరులైనటువంటి వారందరికీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు అనేక మంది ఉద్యమంలో పాల్గొని ఇప్పటికీ నిరుద్యోగులుగా ఉన్నారని ఆనాడు ఎందుకోసం తెలంగాణ ఉద్యమం చేశామంటూ కంటనీరు పెడుతున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఉద్యమంలో పాల్గొంటే ఈరోజు కొంతమందికే పరిమితమైందని తెలంగాణలో ఇప్పటికీ ఆంధ్ర పెత్తనం కొనసాగుతున్నదని ఇలాంటివారు సెప్టెంబర్ 2 వరకు డేట్ లైన్ పెడుతున్నామని చంద్రశేఖర రావు వెంటనే ఇలాంటి వారిని తెలంగాణ నుండి తరిమి వేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు ఉద్యమాల చరిత్ర కలిగినటువంటి స్టేషన్ ఘన్పూర్ మండలం తాటికొండ గ్రామంలో సెప్టెంబర్ 17వ తేదీన స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ ఉద్యమకారులు కవులు కళాకారులకు సన్మాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్రంలో నలుమూలలో ఉన్నటువంటి అనేకమంది ఆ గ్రామానికి వస్తున్నారని వారు తెలిపారు.సర్దార్ సర్వాయి పాపన్న పేరుగాంచిన గ్రామము తాటికొండలో ఆనాడు 12 మంది సైన్యంతో ఉద్యమాన్ని చేపట్టి 12,000 మందిని తయారు చేసిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్నకు దక్కినదని మొగలు సామ్రాజ్యాన్ని కదగడలాడించిన ఆయన నేటికీ ఆదర్శంగా నిలిచాడని చెప్పారు ఆయన పేరుతో అనేక కార్యక్రమాలు తాటికొండ గ్రామంలో నిర్వహిస్తున్నారని ఆయన ఏర్పాటు చేసిన గడి గోడలోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఒక కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని త్వరలోనే ఆ కమిటీని ప్రకటిస్తామని వారన్నారు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చేటువంటి వారికి భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని వారన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి గుర్రం యాదగిరి మాజీ ఎంపీటీసీ పాతీ కుమార్, గట్టు శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు రంగయ్య, సమ్మయ్య, పులి శ్రీనివాస్ లతోపాటు పలువురు పాల్గొన్నారు

## పల్లె నిద్ర పేరుతో ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజల చేతిలో బిఆర్ఎస్ కు గుణపాఠం తప్పదు"

**-దూదిపాల బుచ్చిరెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు**



**శాయంపేట, ఆగస్టు 22, మనం న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పల్లెనిద్ర పేరుతో మళ్లీ ప్రజలను మభ్యపెట్టి రాబోయే ఎలక్షన్లలో లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నారని కానీ ప్రజలు మీ మాయ మాటలు నమ్మరని రాబోయే ఎలక్షన్లలో మీకు ప్రజల చేతిలో ఓటమి తప్పదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం శాయంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెలలో కురిసిన భారీ వర్షాలకు రైతులు వేసుకున్న పంటలు వరదలతో ఇసుక మేటలు పెట్టి ముంపునకు గురి అయ్యి తీవ్రంగా నష్టపోగా మండలంలోని లోతట్టు ప్రాంతాల పేద బడుగు బలహీనవర్గాల ప్రజల ఇండ్లు నీట మునిగి వారి నిత్యవసర సరుకులైన బియ్యం మరియు ఉప్పు పప్పులు నష్టపోయిన పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఇవాళ ఓట్ల కోసం కొత్త నాటకానికి తెర లేపడం సిగ్గుచేటు గత రబీ సీజన్లో మిల్లర్ల యొక్క దోపిడిని తట్టుకోలేక శాయంపేట మండల రైతులు వారికి జరిగిన అన్యాయాన్ని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా కూడా మిల్లర్లపై చర్యలు తీసుకుని రైతులకు అండగా నిలబడని మీరు ఏ మొహం పెట్టుకొని మండల ప్రజలను ఓట్లు అడుగుతారు మీరు మండల పరిధిలో నాలుగు సంవత్సరాల క్రితం డబుల్ బెడ్ రూమ్ మరియు పిఎసిఎస్ భవన నిర్మాణం కోసం వేసిన శిలాఫలకాలు పనులు చేయక వెలవెల పోతుంటే రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉండి మండలాని అభివృద్ధి చేయని మీరు మూడు నెలల్లో నిధులు మంజూరు చేసిఅభివృద్ధి చేస్తానని మాయ మాటలు చెప్పడం మీ దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం మీరు ఎన్నికల లబ్ధి కోసం ఎన్ని మాయమాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో అధికార బీఆర్ఎస్ కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మల రమేష్ ప్రధాన కార్యదర్శులు చిందం రవి వలి హైదర్ రఫీ ఐరబోయినరాజు నరేష్ రెడ్డి జగన్ కొమ్ముల విష్ణు సంపత్ గడిపే కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఓటరు గుర్తింపు పై అవగాహన సదస్సు



**పరకాల, ఆగస్టు 22, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గం పరిధిలోని కొత్త పోలింగ్ బూత్ లు ఏర్పాటు కొత్త ఓటర్ నమోదు ప్రక్రియపట్ల మరణించిన వారి ఓటు తొలగింపు కార్యక్రమం, ఓటర్ ఒక బూత్ నుండి మరొక బూత్లోకి ఓటును మార్పిడి చేసుకోవడం లాంటి తదితర అంశాలను గూర్చి పరకాల ఆర్టీవో ఆఫీసులో ఉదయం 11:00 గంటలకు జరిగిన అవగాహన సమావేశంలో పరకాల నియోజకవర్గంలో గతంలో మరియు నూతనంగా నమోదు అయినటువంటి మొత్తం ఓటర్ జాబితాను విడుదలచేసి, అన్ని రాజకీయ పార్టీలకు సిడి కాపీలను పరకాల తహసీల్దార్ నాయిని జగన్మోహన్ రెడ్డి గారు అందచేశారు , ఓటర్ నమోదు ఇంచార్జ్ ఆర్ఎల్ఓ వై.విజయశ్రీ గారు, పొట్లపాటి రవీందర్ రావు గారు, ఆర్టీవో ఆఫీస్ అధికారులు సిబ్బంది సూదమల్ల భద్రయ్య గారు పాల్గొన్నారు అనంతరం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ బూతులు అందుబాటులో ఏర్పాటు చేయాలని ఎన్నికల అధికారులు తగుజాగర్తలు చేపట్టాలని వారు అన్నారు వీరితో పాటుగా బిఆర్ఎస్ నాయకులు బొచ్చు భాస్కర్ సిలువేరు రాఘవ చింతల భాస్కర్ మరియు పరకాల నియోజకవర్గం పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు భాద్యులు అన్ని గ్రామాలనుండి అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బిఎల్ఓ), ఆర్పి లు తదితరులు పాల్గొన్నారు

## తెగుళ్ల నివారణకు జీవ ఎరువులు అవసరం



**శాయంపేట, ఆగస్టు 22, మనం న్యూస్ :** భూమిలో జీవన ఎరువులు తెగుళ్ల నివారణకు అవసరం అని ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ క్షేత్ర సిబ్బంది షేక్. గౌస్ అన్నారు నేల పునరుద్ధాధక వ్యవసాయంలో బాగంగా మండలములోని ప్రగతి సింగారం గ్రామంలో ఎల్జి రైతుల సమావేశంలో మాట్లాడుతూ ట్రైకొడర్మ లాంటి జీవసంబంద ఎరువులు అగ్గి తెగులు . వేరుకుళ్లు , ఎండు తెగుళ్లు నుండి పంటను కాపాడు కోవచ్చు అని అన్నారు. అనేక రకాల రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం వల్ల నేలలో సేంద్రియ కర్బనం తగ్గి తెగుళ్ల వ్యాప్తి చెందే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మాజీ సర్పంచ్ పిట్టల.సంజీవ గారు పిట్టల.రాజయ్య, చిలుకల. సుధాకర్ పెద్దిరెడ్డి. తిరుపతిరెడ్డి తాల్ల.వంశీ.గోగుల.రాజిరెడ్డి అబ్దుల్ ప్రజ్వల్ సిబ్బంది పాల్గొన్నారు....

## అటవీ అనుమతులు మంజూరు చేసిన ఫారెస్ట్ అధికారులకు జడ్పీ చైర్మన్ల కృతజ్ఞతలు



**మల్హర్, ఆగస్టు 22, మనం న్యూస్ :** పెద్దతూండ్ల నుండి భూపాలపల్లి రహదారికి అటవీ అనుమతులు మంజూరు చేసిన అటవీశాఖ ఉన్నతాధికారులను బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ , పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ ఫారెస్ట్ భవన్ లోని వారి కార్యాలయంలో మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇన్స్పెక్టర్ జెనరల్ ఆఫ్ ఫారెస్ట్ డా. త్రినాథ్ కుమార్, ప్రధాన అటవీ ముఖ్య రక్షణాధికారి రాకేష్ మోహన్ డొబ్రియాల్, ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ మోహన్ సి పార్గెయిన్ లను కలిసి తమ విజ్ఞప్తి మేరకు అనుమతులు మంజూరు చేసినందుకు పూల బొకే అందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీరు ప్రతిపాదన చేసిన అటవీ అనుమతులు కోరిన ప్రదేశంలో ఎలాంటి ఉల్లంఘనలు జరుగనందున మీ న్యాయమైన కోరికను పరిగణలోకి తీసుకుని తాము అనుమతులు మంజూరు చేశామని, అటవీ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేయాలనుకునే వారు మీలాగ వాయిలేషన్ లేకుండా అనుమతుల కోసం ప్రయత్నం చేయాలని వారు అభినందించారు. వారి వెంట బిఆర్ఎస్ యువనాయకుడు జక్కు రాకేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ ఉన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యం లో రైస్ బ్యాగ్ చాలెంజ్ - 25

**వరంగల్ టౌన్, ఆగస్టు 22, మనం న్యూస్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో గట్టికల్ గ్రామం, రాయపర్తి మండలం, వరంగల్ జిల్లాకు చెందిన కాంబోజు ఊర్మిళ రాములు దంపతుల కుమారుడు కాంబోజు రమేష్ పుట్టినరోజు సందర్భంగా కాంబోజు రమేష్ కృష్ణవేణి దంపతుల సహకారంతో రంగంపేట, భద్రకాళి టెంపుల్ లైన్ వరంగల్ లో ఉన్న వరద బాధిత కుటుంబానికి రైస్ బ్యాగ్ చాలెంజ్ - 25 భాగంగా 25 కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, భావన, జ్యోతి, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, బిటుకూరి యాకయ్య, సృజన, పాలకుర్తి విష్ణు, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ పాల్గొన్నారు.

# వేతన సవరణ కమిషన్‌ను వెంటనే నియమించాలి

**-నన్నెబోయిన తిరుపతి టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



శాయంపేట, ఆగస్టు 22, మనం న్యూస్ : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శాయంపేట మండలంలోని గట్లకానిపర్తి,పెద్దకోడెపాక,మైలారం,శాయంపేట,మాందారిపేట,తదితర ప్రభుత్వ ఉన్నత ,ప్రాథమిక పాఠశాలలో లోని ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశాలలో ముఖ్య అతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి , రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ మాట్లాడుతూ జూన్ 31 తో గత పిఆర్సి సమయం ముగిసినందున ప్రభుత్వం వెంటనే జులై 1 నుండి రావలసిన నూతన వేతన సవరణ స్కేల్స్ కోసం ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిషన్ను నియమించాలని, ఆలోగా ఉద్యోగ ఉపాధ్యాయులకు మధ్యంతర భృతిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ప్రభుత్వం విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, గత ఏడేండ్లుగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ,ఐదేండ్లుగా బదిలీలు నిర్వహించకపోవడం, పాఠశాలల్లో నూతన రిక్రూట్మెంట్ లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని , ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు బదిలీల ప్రక్రియను వెంటనే నిర్వహించి , పాఠశాలల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు .ఉద్యోగుల జీవిత భద్రతకు ప్రమాదంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు .పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ కోసము సర్వీస్ పర్సన్లను నియమించాలని, కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రెగ్యులర్ పే స్కేళ్లను వర్తింపజేసి, సమాన పనికి సమానమైన వేతనాన్ని చెల్లించాలని ,ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు . సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, టీచర్లు ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు బిల్లా సుబ్బారావు ,జిల్లా నాయకులు చంద్రగిరి లక్ష్మయ్య ,కుమారస్వామి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్‌లో పట్టపగలే పక్కా చోరీ

**-ఒకే రోజు రెండు ఇండ్లను ఉడ్చేసిన దొంగలు**
**-గుర్తుతెలియని దొంగ ద్విచక్ర వాహనంతో రెండు లక్షల 50 వేల తో ఉడాయింపు**



**జనగామ, ఆగస్టు 22, మనం ప్రతినిధి :** తిరుమల తిరుపతి దర్శనానికి వెళ్లి తిరిగి వచ్చేలోపే తాళాలు వేసి ఉన్న రెండు ఇండ్లను టార్గెట్ చేసి ద్విచక్ర వాహనం పలు వస్తువులతో పాటు రెండు లక్షల 50 వేలు పట్ట పగలే దొంగిలించిన సంఘటన జనగామ జిల్లా కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ లో గత కొన్ని సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న లోనె మధుమోహన్ జీ తిరుమల తిరుపతి దర్శనం కోసం ఈనెల 16 న వెళ్లి తిరిగి వచ్చేలోపే ఆదివారం మిట్ట మధ్యాహ్నం ఇంట్లో దొంగలు చొరబడగా అదే రోజు కూరగాయల వ్యాపారి లక్ష్మి ఇంట్లో వస్తువులతో రెండు లక్షల 50 వేలు పాటు మధుమోహన్ జీ ఇంట్లో ఉన్న వాహనంతో ఉడాయించాడు. దర్శనానికి వెళ్లి తిరిగి వచ్చిన యజమాని పోలీసులకు సమాచారం ఇవ్వగా ఆధారాలు సేకరించి దొంగతనం జరిగిన తీరును పలు సీసీ కెమెరాల ద్వారా సేకరించడంతో దొంగిలించిన ద్విచక్రహనంపై దొంగ హైదరాబాద్ రోడ్డు వైపు వెళ్తున్నట్లు సీసీ ఫుటేజ్ లో నమోదవడం గుర్తించారు . ఒకే రోజు రెండు ఇండ్లలో దొంగతనం జరగడంతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి దొంగల ఆచూకీ కోసం పలుకోనాల్లో దర్యాప్తు చేస్తున్నారు

# ఎమ్మెల్యే అరూరికి అభినందనల వెల్లువ







**వరంగల్, ఆగస్టు 22, మనం న్యూస్ :** మూడవసారి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ అరూరి రమేష్ ని ప్రకటించిన సందర్భంగా మంగళవారం హన్మకొండ లోని ఎమ్మెల్యే నివాసం వద్ద నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాపై నమ్మకంతో మరొకసారి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి ధన్యవాదాలు నా వెంట ఉండి అనుక్షణం నాతో నడిచిన ప్రతి కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మరింత ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తానని రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది

# ఫౌండర్స్ ల్యాబ్ కంపెనీ తో కిట్స్ వరంగల్ ఎంఓయు



**హసన్‌పర్తి, ఆగస్టు 22, మనం న్యూస్ :** హైదరాబాద్‌లోని ఫౌండర్స్ ల్యాబ్ కంపెనీతో కిట్స్ వరంగల్ కు మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం కుదుర్చుకోగా ఒప్పంద పత్రాల పై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం నూతన పరిశోధనలకు, వ్యవస్థాపకత, పరిశ్రమ నిర్మాణ నైపుణ్య, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహించే సాంకేతిక విద్య అభివృద్ధికి తోడ్పడుతుంది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి, కో ఫౌండర్ శకుంతల సంయుక్తంగా ప్రకటించారు. కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్(కిట్స్ డబ్ల్యూ) వారు హైదరాబాద్‌లోని ఫౌండర్స్ ల్యాబ్ కంపెనీ తెలంగాణ వారితో ఎంఓయూ కిట్స్ డబ్ల్యూ క్యాంపస్‌లోని కమిటీ హాల్‌లో ఒప్పందం కుదుర్చుకున్నారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని ఫౌండర్స్ ల్యాబ్ కంపెనీ సహ వ్యవస్థాపకులు శకుంతల మాట్లాడుతూ స్టార్టప్ సపోర్ట్, అడ్వైజరీ, గో-టు-మార్కెట్ స్ట్రాటజీ, ఎంఎస్ ఎంఈ సపోర్ట్, సోషల్ అండ్ డిజిటల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్, ఫండ్ రైజింగ్ వంటి రంగాలకు ఫౌండర్స్ ల్యాబ్ అనుకూలీకరించిన పరిష్కారాలను అందిస్తుందని తెలిపారు. మా కంపెనీ నినాదం బిల్డ్ ఎంటర్‌ప్రైజ్ – బిల్డ్ నేషన్, ఇది సమాజ ప్రయోజనం కోసం విద్యార్థి సంఘంలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత, సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది అని తెలిపారు. కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపి., కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హైదరాబాద్‌లోని ఫౌండర్స్ ల్యాబ్ కంపెనీ తెలంగాణ వారితో ఎంఓయూ కుదుర్చుకున్నందు కు గాను ప్రిన్సిపాల్ ని, అధ్యాపకులను అభినందించారు. ఈ అవగాహన ఒప్పందం కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి, హైదరాబాద్‌కు చెందిన ఫౌండర్స్ ల్యాబ్ కంపెనీ సహ వ్యవస్థాపకులు, శకుంతల ఈ పరస్పర ఒప్పందంపై ఇరువురు సంతకాలు చేశాము అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్. కె అశోక్ రెడ్డి హైదరాబాద్‌లోని ఫౌండర్స్ ల్యాబ్ కంపెనీతో ఎంఒయును మార్పిడి చేసుకున్నందుకు వ్యవస్థాపకులు, శకుంతల కు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థుల ప్రయోజనం కోసం మేము విద్యార్థుల వర్క్‌షాప్‌లు, సమావేశాలు, సెమినార్‌లు, అతిథి ఉపన్యాసాలు, శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తాము. రీసెర్చ్ స్కాలర్‌లు, విద్యార్థుల ప్రయోజనం కోసం ప్రత్యక్ష ప్రాజెక్టులను రూపొందించడానికి, శాస్త్రీయ సంబంధాలను నెలకొల్పడానికి, ఉమ్మడి సాంకేతిక పరిశోధన లను ప్రోత్సహించడానికి అద్భుతమైన అవకాశం ను ఆయన హైలైట్ చేశారు. కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఐస్వేర్ అర్ఈ– ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ హెడ్ ప్రొఫెసర్ కె రాజనరేందర్ రెడ్డి మాట్లాడుతూ పరిశోధనలను మార్పిడి చేయడం, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక థీమ్ లను విశ్లేషించడం, వినూత్న రీతిలో పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై ఈ అవగాహన ఒప్పందం ఉంది సాంకేతిక నైపుణ్యం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, అభ్యాసాలపై బలమైన అవగాహన కలయిక అవసరమయ్యే బహుళ స్థానాలు ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిట్స్ డబ్ల్యు యాజమాన్య సభ్యులు, కిట్స్ డబ్ల్యు రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి, వివిధ విభాగాల హెచ్‌డి లు, డీన్ లు, సెంటర్ ఫర్ ఐస్వేర్ అర్ఈ– ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ హెడ్ ప్రొఫెసర్ కె రాజనరేందర్ రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డాక్టర్ డి ప్రభాకరా చారి, కోఆర్డినేటర్ ఇడిసి, డాక్టర్ బి జగదీష్ కుమార్, ఐఐసి ప్రెసిడెంట్ డా ఎస్ సునీల్ ప్రతాప్ రెడ్డి, ఈడిసి అధ్యాపకులు వరుసగా, కె కిషోర్ కుమార్, కె అజిత్, డాక్టర్ ఈ కళ్యాణ్ రావు, డా వి రాజు, డా నవీన్ అండ్ సమీర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్రకులాల ఆధిపత్యాన్ని కూల్చడానికే పరకాలలో పాదయాత్ర






### పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి పూరెళ్ళ రమేష్

**పరకాల, ఆగస్టు 22, మనం న్యూస్ :** ధర్మ సమాజ్ పార్టీ డి.ఎస్.పి పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి పూరెళ్ల రమేష్ పాదయాత్ర 2 వ రోజు కొనసాగింది పరకాల పట్టణ కేంద్రంలోనీ సిఎస్ఐ కాలనీ నుండి మాదరం కాలనీ లో ఇంటింటి ప్రచారం చేసి అక్కడి నుండి పైడిపల్లి మీదుగా నాగారం గ్రామానికి చేరుకుని ఇంటింటి ప్రచారం చేశారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఏ గ్రామంలో చూసిన ప్రజల బ్రతుకులు చిద్రమై మరణానికి దగ్గరగా ఉన్న గ్రామాలే తప్ప అభివృద్ధి జరిగిన ఏ ఒక్క గ్రామం కూడా లేదు అని అగ్రకులాల ఆధిపత్యాన్ని ఎండగట్టారు మన బ్రతుకులు మారాలంటే మనం పదికాలాల పాటు చల్లగా బ్రతకాలి అంటే మనం బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలం అధికారంలోకి రావాలి అప్పుడే అంబేద్కర్ కోరుకున్న సంక్షేమ రాజ్యం ఏర్పడుతుంది తద్వారా మన పిల్లలకి ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు అందుతుంది అని ప్రజల్లో మనో ధైర్యన్ని నింపడం అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి రాజు పూలమాల జిల్లా నాయకులు యుగెందర్ సునీల్ బొచ్చు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ బిపాస్ నిబంధనల ప్రకారమే భవన నిర్మాణ అనుమతుల జారీ

**-జిడబ్ల్యూఎంసీ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్**

**-పలు ప్రాంతాల్లో భవన అనుమతుల నిమిత్తం స్థలాల పరిశీలన**



వరంగల్, ఆగస్టు 22, మనం న్యూస్ : టీఎస్ బిపాస్ నిబంధనల ప్రకారమే భవన నిర్మాణ అనుమతుల జారీ చేయడం జరుగుతుందని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన గ్రేటర్ వరంగల్ పరిధిలోని టీఎస్ బిపాస్ క్రింద ఇంటి నిర్మాణం మంజూరు కొరకు ఉర్స్ ముకుందా కాలనీ, గవిచర్ల గుంటూరు పల్లి ప్రాంతంలో, ఓ సిటీ,



కాశిబుగ్గ తదితర ప్రాంతాల్లో స్థలాలను కమిషనర్ పరిశీలించి, టీఎస్ బిపాస్ లోనే భవన నిర్మాణ అనుమతులు పొంది నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎలాంటి డివియేషన్ లేకుండా నిర్మాణాలు చేపట్టాలని, లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సిపి వెంకన్న, ఏసిపి బషీర్ తదితరులు ఉన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు ఎమ్మెల్యే పరామర్శ



**కాటారం, ఆగస్టు 22 ,మనం న్యూస్ :** కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ముత్యాల రామ్ రెడ్డి, సంతోష్ శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతుండగా, ఏఐసీసీ కార్యదర్శి, మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు మంగళవారం పరామర్శించారు. అనంతరం అదే గ్రామంలో అజ్మీర బాల కిషన్, ధరా సోత్ కాసిరాం, హట్కర్ గోపిలు ఇటీవల మరణించగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, సర్పంచి రఘురాం నాయక్, ఎంపీటీసీ రూపా దేవి ఓం సింగ్, కాటారం ఎంపీటీసీ జాడి మహేశ్వరి, యూత్ కాంగ్రెస్ నాయకులు చీమల సందీప్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా కమిషనర్ ను కలిసిన ట్రాఫిక్ ఏసిపి



**జిడబ్ల్యూఎంసీ, ఆగస్టు 22, మనం న్యూస్ :** ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎం భోజ రాజు మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ను కలిసిన వారిలో ట్రాఫిక్ సిఐ పి వెంకన్న, ఎస్ఐ రణధీర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే అరూరి



**వరంగల్ టౌన్, ఆగస్టు 22, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 3 వ డివిజన్ పైడిపల్లి గ్రామానికి చెందిన గ్రామ రైతు కో ఆర్డినేటర్ పల్లం బిక్షపతి మనవరాలు మొదటి పుట్టిన రోజు వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# 25, 26న ఆధునిక వ్యవసాయ పరికరాలు, పనిముట్లు, యంత్రాల ప్రదర్శన

## నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**వరంగల్, ఆగస్టు 22, మనం ప్రతినిధి :** నర్సంపేట నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు 25, 26 ఆగస్టు 2023 రోజులలో "ఆధునిక వ్యవసాయ పరికరాలు, పనిముట్లు. "యంత్రాల ప్రదర్శన" ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ ప్రాజెక్టు కోసం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ వారు రూ. 75 కోట్ల నిధులను కేటాయించిందని, అందులో నర్సంపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా 50 శాతం సబ్సిడీతో రూ. 37.5 కోట్లు విడుదల చేయగా దాదాపు 63000 మంది రైతులకు వివిధ రకాలైన వ్యవసాయ పనిముట్లు పరికరాలు, యంత్రాలు, ఆధునిక నూతన వరువడి సృష్టించినటువంటి యంత్రాలతో పాటు డ్రోన్లు కూడా అందుబాటులో ఉంచబడుతుందని, ప్రస్తుత పరిస్థితులలో కూలి రేట్లు, కూలీల కొరత కారణంగా దిగుబడులు తగ్గడమే కాకుండా రైతులకు వ్యవసాయం పట్ల అనాసక్తి పెరుగుతున్న క్రమంలో ఈ పథకంతో తక్కువ సమయంలో తక్కువ శ్రమతో రైతులు అధిక దిగుబడులే కాకుండా అధిక ఆదాయం పొందడం, పంటలలో వైవిధ్యం తీసుకురావడానికి దోహదపడుతుంది. వ్యవసాయ యాంత్రీకరణ పథకంతో నూతన సాంకేతికతతో రైతులు అద్భుత ఫలితాలు సాధిస్తారు. ఇట్టి యంత్రాలను భారతదేశంలో ఉన్నటువంటి వివిధ కంపెనీలు ఈ ప్రదర్శనలో పాల్గొనడమే కాకుండా రైతులకు అందుబాటులో కూడా తీసుకురావడం జరుగుతుంది గత మార్చి, ఏప్రిల్ లో కురిసినటువంటి వడగండ్ల వానకు నష్టపోయినటువంటి వివిధ పంటలకు ఎకరాకు రూ. 10000 చొప్పున దాదాపు రూ. 42 కోట్లను 32636 మంది రైతులకు పంపిణీ చేసే కార్యక్రమం త్వరలో మొదలుకావడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాలో విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలు (ఎఫ్‌పిఓ) గత సంవత్సరంలో ధాన్యం కొనుగోలు గాను వచ్చినటువంటి దాదాపు 73 లక్షల కమిషన్ సొమ్మును కూడా వారికి చెక్కుల రూపంలో అందజేయడం జరుగుతుంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 38 ఎఫ్‌పిఓ లు వివిధ వ్యాపారాలు నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహిస్తూ రైతులకు చేదోడు వాదోడుగా ఉంటూ చిన్న సన్న కారు రైతులను బలోపేతం చేయడమే కాకుండా తోటి రైతులకు అండగా నిలుస్తున్నారు. కావున నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల రైతులు, రైతుబంధు సమితి సభ్యులు, గ్రామ కోఆర్డినేటర్లు, మండల కోఆర్డినేటర్లు, జిల్లా కార్యవర్గం, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ స్థాయిలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు అందరూ ఈ యొక్క గొప్ప కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కేసీఆర్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్, ఆగస్టు 22, మనం న్యూస్ :** తనపై నమ్మకంతో వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మరోసారి ప్రకటించడం పట్ల కృతజ్ఞతతో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కేసీఆర్ ని వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి కేసీఆర్ ఆశీర్వదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కెసిఆర్ వరంగల్ తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను ప్రకటించడంతో కెసిఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రజా ఆశీర్వాదం పార్టీ అధ్యక్షులు కెసిఆర్ ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తు ప్రజాసేవలో ముందుంటానాని మరోమారు తమ ఓటుతో నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించెందుకు సిద్ధంగా ఉన్నారని ప్రగాఢ నమ్మకాన్ని వ్యక్తం చేశారు. తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కెసిఆర్ కి, మంత్రి కేటీఆర్, హరీష్ రావు, జిల్లా మంత్రులు, మేయర్, చేర్మెన్, అండగా నిలిచిన వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



**వరంగల్, ఆగస్టు 22, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని ప్రకటించిన సందర్భంగా మంగళవారం హైదరాబాద్ లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎమ్మెల్యే నరేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్, ఆగస్టు 22, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో వరుసగా రెండవసారి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లి ఎమ్మెల్యే నరేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ వన బోజనాలకు హాజరైన ఎమ్మెల్యే అరూరి





**ఐనవోలు, ఆగస్టు 22, మనం న్యూస్ :** ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వనభోజనాలకు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గడ్డల రాజు, యువజన నాయకులు బర్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తల సంబరాలు



**పర్వతగిరి, ఆగస్టు 22, మనం న్యూస్ :** రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సోమవారం తెలంగాణ భవన్‌లో ప్రకటించారు. మొత్తం 119 నియోజకవర్గాలకుగాను 115 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఈ నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ ను సీఎం కేసీఆర్ ప్రకటించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, దౌలత్ నగర్ గ్రామంలో బిఆర్ఎస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డల రాజు, యువజన నాయకులు బర్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అభిమానులు, గ్రామస్థులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలు స్వీట్స్ పంచుకున్నారు. బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బర్ల యాకయ్య, పర్వతగిరి గ్రామ పార్టీ అధ్యక్షుడు రంగు వెంకన్న,సీనియర్ నాయకులు దొనికి కొమురయ్య, చిమల బిక్షపతి,పిండి వెంకన్న ఆడేపు శ్రీనివాస్, కార్యకర్తలు గాదరి ఉపస్వామి, గడల మల్లయ్య, బర్ల యాకయ్య, పోలోజు సత్తయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యవతి రాథోడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్, ఆగస్టు 22, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో వరుసగా రెండవసారి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ ని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ ఎమ్మెల్యే నరేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు.